# నక్షత్రాలు

1. పాలపుంతలో ఉండే నక్షత్రాల సంఖ్య?
జ. 15000 కోట్ల నక్షత్రాలు

2. ఓ గెలాక్సీలో ఉన్న నక్షత్రాల సంఖ్య?
జ. 10 బిలియన్‌ల వరకు

3. సూర్యుని తర్వాత భూమికి దగ్గరగా ఉన్న నక్షత్రం?
జ. ప్రాక్సిమాసెంటావ్‌రి

4. సూర్యుని తర్వాత కాంతివంతమైన నక్షత్రం?
జ. సిరియాస్

5. నక్షత్రాలు ఏర్పడ్డానికి అవసరమైన ఉష్ణోగ్రత?
జ. 10 మిలియన్ సెంటీగ్రేడ్

6. నక్షత్ర వీధిలో ఎంత శాతం ద్రవ్యరాశి నక్షత్రాలు ఉంటాయి?
జ. 98 శాతం

7. ఇప్పటి వరకు కనుగొన్న నక్షత్రాల్లో పెద్దది?
జ. ఎప్సిలాన్ అరిగా

8. నక్షత్రాల చుట్టూ గ్రహాలు తిరిగే మార్గాన్ని ఏమంటారు?
జ. కక్ష్య

9. ఒరియన్, కరోనా బొరియాలిస్ సిగ్నస్, ఆర్సామైనర్, ఆర్సామేజర్ అనేవి వేటికి ఉదాహరణలు?
జ. నక్షత్ర మండలాలు

10. ధృవ నక్షత్రాన్ని ఆంగ్లంలో పొలారిస్ అంటే, సప్తర్షి మండలాన్ని ఆంగ్లంలో ఏమంటారు?

జ. గ్రేట్ బేర్

11. నాగలి ఆకారం(లేదా) గాలి పటం ఆకారంలో ఉండే నక్షత్రాల కూటమి?

జ. సప్తర్షి మండలం

12. సంవత్సర కాలంలో నక్షత్రాల మధ్యగా గమించే సూర్యుని గమనం?

జ. ఎక్లిప్టిక్

13. ఎక్లిప్టిక్‌కు దగ్గరగా ఉండే పట్టీ లేదా బెల్టు వంటి భాగాన్ని ఏమంటారు?

జ. రాశి చక్రం

14. ఏరిస్ అనే రాశి గుర్తు తెలుగులో దేనిని సూచిస్తుంది?

జ. మేషం

SAKSHI